

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 28 జనవరి 2026 పేజీలు 8





**మహబూబ్‌నగర్, సూర్య ప్రతినిధి:** అనుకున్నట్లుగానే మునిసిపల్ ఎన్నికలకు షెడ్యూల్ ప్రకటించారు. హైదరాబాదులో మీడియా సమావేశంలో ఎన్నికల కమిషనర్ విలేకరుల సమావేశంలో ఈ మేరకు మున్సిపల్ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ప్రకటించారుఈ జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఇదే రోజు ఆయాపురపాలికల పరిధిలో ఓటర్ల జాబితాను వెల్లడించడంతోపాటు నామినేషన్లు స్వీకరించను న్నారు. నామినేషన్లకు తుది గడువు ఈనెల 30 కాగా.. ప్రతిరోజూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్లు తీసుకోనున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఎక్కడైనా అనుకోని అవాంతరాలు ఎదురైతే 12న రీపోలింగ్ నిర్వహించనున్నారు. 13న ఓట్ల లెక్కింపు చేపట్టి అదే రోజు ఫలితాలు వెల్లడించనున్నారు.

**ఒక కార్పొరేషన్, 18 మున్సిపాలిటీల్లో :** ఉమ్మడి పాలమూరులోని మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఒక కార్పొరేషన్, 20 మున్సిపాలిటీలు ఉన్నాయి. మహబూబ్‌నగర్‌లోని జడ్చర్ల, నాగర్‌కర్నూల్‌లోని అచ్చంపేట పురపాలికల పాలక వర్గాల పదవీ కాలం మే నెలలో ముగియనుంది. ఇవిపోనూ మిగిలిన 19 (ఒక కార్పొరేషన్, 18 మున్సిపాలిటీలు) వాటిలో ఎన్నికలు జరగనున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌గా ఆవిర్భవిం చింది. ఇదే జిల్లాలో మేజర్ పంచాయతీగా ఉన్న దేవరకద్ర, నారాయణపేట జిల్లాలో మద్దూర్ మున్సిపాలిటీలుగా రూపాంతరం చెందాయి. ఈ మూడు పురపాలికల్లోనూ తొలిసారిగా ఎన్నికలు జరగనున్నాయి.

# నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల( నారాయణపేట, మక్తల్, కోస్గి, మద్దూరు)లో వార్డు ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సీ.ఎస్.కే రామకృష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినీ అన్నిజిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లలతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్‌ల నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. గత నెల డిసెంబర్‌లో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించినట్లే, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ఆమెతెలిపారు. అనంతరం ఎన్నికల కమిషనర్ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్డ్ ను విడుదల చేశారు. కాగా నారాయణపేట కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వీసీలో పాల్గొన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల ఎన్నికలకు షెడ్యూల్డ్ విడుదల అయిందని, ఈ నెల 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, నామినేషన్ల ప్రక్రియ మొదలుకుని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ, తుది జాబితా, గుర్తుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ నిర్వహ ణకు ఏర్పాట్లు, స్ట్రాంగ్‌రూమ్, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ,

మిగతా 2లో

# మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్

## - ఇప్పటివరకు ఖరారు గాని అభ్యర్థుల టికెట్లు
## - ఆశావాహుల్లో టెన్షన్, టెన్షన్



**కల్వకుర్తి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కల్వకుర్తి ము న్సిపాలిటీ అధికారులు నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కానీ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీ అభ్యర్థుల టికెట్లు ఇప్పటివరకు ఖరారు కాలేదు. కొంతమందిని మాత్రమే ఖరారు చేసింది. నామినేషన్ల ప్రక్రియ ఈనెల 28 బుధవారం నాడు ప్రారంభం అవుతున్న తరుణంలో ఆశావాహుల్లో టెన్షన్ మొదలైంది. పార్టీ కోసం కష్టపడిన వాళ్లకే అధిష్టానం టికెట్ ఇస్తుందని నమ్మకం ఉందని కొందరు ఆశావాహులు బహిరంగంగానే పేర్కొంటున్నారు, కొందరు మాత్రం మాజీ కౌన్సిలర్లకు మాత్రమే మళ్లీ టికెట్ ఇస్తారని నమ్మకంతో ఉన్నారు, ఒక వార్డులో ఇద్దరు లేదా ముగ్గురు ఆశావాహులు ఉన్నప్పటికీ ఆయా పార్టీ నేతలు బుజ్జగిస్తూ మీకే టికెట్ ఇస్తాం లే నచ్చ చెప్పే ప్రయత్నం చేస్తున్నారు, టికెట్లు కేటాయిస్తే, టికెట్లు రానివాళ్లు ఎక్కడ జారికుంటారో అని టికెట్ల కేటాయింపు విషయంలో మూడు ప్రధాన పార్టీలు ఆలస్యం చేస్తూ వచ్చాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ ఎన్నికలకు హఠాత్తుగా గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అందరూ ఆయామయంలో పడిపోయారు. అయా పార్టీల ఆశావాహులు ఇండిపెండెంట్ లు ఇప్పటికే వార్డులలో ప్రచారం మొదలుపెట్టారు. ప్రధాన పార్టీలు ఏ విధంగా నిర్ణయం తీసుకుని టికెట్ల కేటాయింపు చేస్తారో, టికెట్లు రాని ఆశావాహులు ఏ విధంగా నిర్ణయం తీసుకుని ముందుకెళ్తారో వేచి చూద్దాం.

# పిల్లల భోజనం బయట.. టీచర్ల బైక్‌లు లోపల !






- మెనూ ప్రకారం భోజనం గల్లంతు... ఒకే కర్రీతోనే పూట గడుపుతున్న చిన్నారులు
- ప్రభుత్వ రాగి జావా పథకం అమలు కాకపోవడంపై తీవ్ర విమర్శలు
- మధ్యాహ్నం తర్వాత స్కూల్ ఖాళీ ఉపాధ్యాయుల గైర్హాజరుపై గ్రామస్థుల ఆరోపణలు

**ఉప్పునుంతల సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని లక్ష్మాపూర్ (పీజీ) ప్రభుత్వ పాఠశాలలో అనేక వింత పోకడలు వెలుగుచూస్తున్నాయి. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు బయట కూర్చుని భోజనం చేస్తుంటే, అదే సమయంలో ఉపాధ్యాయులకు చెందిన బైకులను వరండాలు, తరగతి గదుల్లో భద్రపరచుకోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. ఇది వింతగా అనిపించినా నిజమని గ్రామస్థులు అంటున్నారు. ఈ పాఠశాలలో మొత్తం 40 మంది విద్యార్థులకు నలుగురు ఉపాధ్యాయులు ఉండగా, అందులో ఒకరు ఆరు నెలలుగా ఎడ్యుకేషన్ లీవ్?లో ఉన్నట్లు సమాచారం. మంగళవారం పాఠశాలను పరిశీలించగా 40 మందికి గానూ కేవలం 20 మంది విద్యార్థులే హాజరైనట్లు తెలిసింది. మెనూ ప్రకారం భోజనం లేని పరిస్థితి పాఠశాలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రభుత్వం

2లో

## నామినేషన్ల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కౌంటింగ్ ప్రక్రియ వరకు ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయా మున్సిపల్ కమిషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామచందర్ నాయక్, నోడల్ అధికారులు సాయిబాబా, జాన్ సుధాకర్, అబ్దుల్ ఖలీల్, రహమాన్, మున్సిపల్ కమిషనర్లు గోల్కొండ నర్సయ్య, శ్రీ రాములు, నాగరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భోజనం బయట.. టీచర్ల బైక్‌లు లోపల !

(మొదటి పేజీ తరువాయి)

నిర్దేశించిన మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకే ఒక్క కర్రీతోనే భోజనం అందిస్తున్నారని, చిన్నారుల వయసు దృష్ట్యా వారి ఇష్టానుసారంగా కర్రీలు అందిస్తున్నామని చెబుతున్నారని గ్రామస్థులు తెలిపారు. కొంతమంది విద్యార్థులు ఇంటి నుంచి అదనంగా సాంబారు వంటి పదార్థాలు తెచ్చుకుని తింటున్న పరిస్థితి కనిపిస్తోంది. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన తల్లిదండ్రులు పాఠశాల విషయాలపై పెద్దగా దృష్టి పెట్టకపోవడం వల్ల ఈ పరిస్థితి కొనసాగుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వం అందించే సన్న బియ్యం భోజనం, వివిధ రకాల మెనూ కర్రీలు కడుపునిండా అందుతున్నాయనే ధీమాలో తల్లిదండ్రులు ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని వారు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు అందని రాగి జావా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉదయం రాగి జావా అందించాలని నిబంధనలు జారీ చేసినప్పటికీ, లక్ష్మాపూర్ పాఠశాలలో అది అమలవడం లేదని స్పష్టమవుతోంది. ఈ విషయమై పాఠశాల హెడ్ మాస్టర్ వెంకటయ్య మాట్లాడుతూ, రాగి జావా ప్యాకెట్లు మొదట్లో ఒకరోజు లేటుగా రావడంతో తమకు అందలేదని తెలిపారు. దీనిపై ఎంఈఓను ప్రశ్నించగా, "ఎవరికి వారు తీసుకెళ్లారు, లేటుగా రావడం మీ ఇష్టం" అనే సమాధానం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాలకు కేటాయించిన క్వాంటిటీ ఆ పాఠశాలకే చేరాల్సి ఉండగా, ఇలా సమాధానాలు రావడం విద్యాశాఖలోని నిర్లక్ష్య పర్యవేక్షణకు నిదర్శనంగా మారిందని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు.



## బ్యాంకింగ్ పై అవగాహన సదస్సు



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఉంద్యాల గ్రామంలో వీఐడీఎస్ సంస్థలో విధులను నిర్వహించే కౌన్సిలర్ల కు వి ఎల్ ఎఫ్ ఎల్ సి స్పెషల్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బ్యాంకింగ్ లావాదేవీల పైన అవగాహన కల్పిస్తూ డబ్బులను ఏ విధంగా పొదుపు చేయాలి బ్యాంకుకు సంబంధించిన కార్యక్రమాలపై అదేవిధంగా బీమా పథకము రుణాలపై విఐడీఎస్ సంస్థకు చెందిన తిరుపతమ్మ రంజిత్ రాకేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట్ల అంజనేయులు గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై విజయ్ కుమార్



**మద్దూరు సూర్య న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మద్దూర్ పట్టణంలోని నామినేషన్ కేంద్రంలో శాంతి భద్రతలు పటిష్టంగా ఏర్పాటు చేస్తున్నట్లు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగాఎస్సై విజయ్ కుమార్, తహశీల్దార్ మునిసిపల్ కమిషనర్ లు కలిసి నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మొత్తం 16 వార్డు లకు సంబంధించి నామినేషన్లు బుధవారం నుండి ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగేందుకు తగిన పోలీస్ బలగాలను మోహరిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలు, అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## జిల్లాలో అన్ని మున్సిపాలిటీలో జనసేనపార్టీ గాజు గ్లాస్ గుర్తుతో పోరుకు సిద్ధం

### - రాష్ట్ర యువజన విభాగం నాయకులు డాక్టర్ మణికంఠ గౌడ్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జనసేనపార్టీ కార్యాలయంలో తెలంగాణ జనసేనపార్టీ రాష్ట్రనాయకత్వం ఆదేశాల మేరకు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేనపార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు డాక్టర్ మణికంఠగౌడ్ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ వార్డ్‌లో పోటీకి సిద్ధంగా ఉన్న అభ్యర్థులు పేర్లు ఇవ్వడం జరిగింది. మరియు ఈ రోజు మరి కొంత మంది పేర్లు ఖరారు చేయడం జరిగింది దాదాపు ప్రతి వార్డ్ నుండి అభ్యర్థలు ముందుకు వస్తున్నారు. ఈసారి తెలంగాణ వ్యాప్తంగా జనసేనపార్టీ ఒంటరిగా పోటీ చేసి కొన్ని సీట్లుకైవసం చేసుకుంటుంది. మన నారాయణపేట జిల్లా వ్యాప్తంగా కూడా కొన్ని సీట్లు అయిన కైవసం చేసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మక్తల్ మున్సిపాలిటీ లో ప్రతి వార్డ్ లో గట్టి పోటీ ఇచ్చి గెలుపు దిశగా ముందుకెళ్తుంది పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి ముందుకు తీసుకెళ్లి ఎన్నికలలో ముందుకు వెళ్తాం మరియు పార్టీ కోసం భవిష్యత్తులో పని చేస్తాం అని రావాలనుకునే వాళ్ళు బీ ఫారం ఆశిం ఆశావాహులకు గెలుపు గుర్రాలకు యువత కు జనసేనపార్టీ ఎపుడు ముందు ఉంటుంది అని డాక్టర్ మణికంఠ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సమావేశంలో జనస్నాపార్టీ నాయకులు పోటీ చేసే అభ్యర్థులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల కేంద్రంలో శ్రీశైలం నిర్వాసితులు అత్యవసర సమావేశం

### - 40 ఏళ్ల నిరీక్షణ.. శ్రీశైలం నిర్వాసితుల గోస



**చిన్నంబావి /సూర్య మేజర్‌న్యూస్:** శ్రీశైలం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు ఇప్పటికీ ఉద్యోగాలు దక్కకపోవడంతో చిన్నంబావి మండల కేంద్రంలో మంగళవారం నిర్వాసితులు అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నిర్వాసితుల కమిటీ సభ్యులు డాగోజీరావు ముఖ్య అతిథిగా హాజరై వివిధ గ్రామాల నుంచి వచ్చిన నిర్వాసితులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు మూడు జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులతో నిర్వాసితుల సమస్యలపై ఎప్పుడు సమావేశం ఏర్పాటు చేస్తారన్న అంశంపై ప్రధానంగా చర్చ జరిగింది. జిల్లా కలెక్టర్లు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సంబంధిత ఎమ్మెల్యేలు, సీఈ, ఎస్?ఈలతో కలిసి సమావేశం నిర్వహించి శ్రీశైలం నిర్వాసితుల ఉద్యోగాలపై తుది నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని నిర్వాసితులు అభిప్రాయ పడ్డారు. గత 40 ఏళ్లుగా రాజకీయ నాయకులు మమ్మల్ని పట్టించుకోలేదని సమావేశంలో పాల్గొన్న నిర్వాసితులు వేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. గత ఆరు నెలల క్రితం జటప్రోల్? గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్.ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు సభలో శ్రీశైలం నిర్వాసితులకు ఉద్యోగాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అదే సభలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కూడా నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతో మాట్లాడారని తెలిపారు. అయితే ఇప్పటివరకు ఆ హామీలపై ఎలాంటి పురోగతి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ఉద్యోగాలు వస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో, జూపల్లి కృష్ణారావు ఫోటో మా గుండెల్లో పెట్టుకుంటాం అంటూ నిర్వాసితులు భావోద్వేగంగా చెప్పారు. కావున మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు తక్షణమే చొరవ తీసుకుని మూడు జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి శ్రీశైలం నిర్వాసిత ప్రాంతాల ప్రజలకు ఉద్యోగాలు కల్పించేలా నిర్ణయం తీసుకోవాలని నిర్వాసితులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాయ గౌడ్, నటరాజ్, గూడెం శాంతయ్య, రాఘవేంద్ర శెట్టి, నటరాజ్, బిచ్చన్న, బెక్కెం కాంతయ్య, రామన్ గౌడ్, హోటల్ హుస్సేన్ నాయుడు, పెంచికలపాడు కుర్మయ్య, బాబుమియా, ఆనంద్, రామకృష్ణ, విష్ణు సాగర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో మండల కార్యాలయాల కొరకు స్థల పరిశీలన



**రాజోలి సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ వినతి మేరకు రాజోలి మండల అధికారులు తాత్కాలిక భవనాలు,స్థల పరిశీలన ఈరోజు కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో తాత్కాలిక ఎంపీడీవో భవనాలు, మండల ఎంపీడీవో సయ్యద్ అబ్దుల్ ఆదేశాలతో వారికింది స్థాయి అధికారులను కొత్త రాజోలిలో ఉండే పాఠశాల భవనాలు ఎంఈఓ భగీరథ రెడ్డి గారి సమక్షంలో మరియు కొత్తగా నిర్మించే మండల ప్రభుత్వ భవనాల కొరకు ఎమ్మార్వో రామ్మోహన్ ఆదేశాలతో స్థల పరిశీలన చేయడం జరిగింది అందుకు కొత్త రాజోలి ప్రజలు ఎన్నో రోజులకు ఎదురుచూస్తున్న సమస్య పరిష్కారం కొరకు మార్గం ఏర్పడినందుకు ఎంతో సంతోష పడినట్టు కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లాస్థాయి నుంచి మండల,గ్రామ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ మండల భవనాలు కొత్త రాజోలి గ్రామంలోని నిర్మించే విధంగా ప్రతి ఒక్కరి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.అట్టి విషయాన్ని దృష్టిపెట్టుకొని ఇట్టి విషయం మీద ఈరోజు అఖిలపక్ష కమిటీ సభ్యులంతా కలిసి మండల అధికారులకు తాత్కాలిక భవనాలు,స్థల పరిశీలన చేయండి అని కోరడంతో వెంటనే స్పందించిన మండల అధికారులు వారికి కిందిస్థాయి అధికారులను పంపించి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని మాపై అధికారులతో చర్చించి కొత్త రాజోలి అభివృద్ధి కొరకు కృషి చేసే విధంగా ప్రయత్నం చేస్తామని తెలియజేయడంతో కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మండల అధికారులైన ఎమ్మార్వో, ఎంపీడీవో మరియు ఎంఈఓ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్త రాజోలి అఖిలపక్ష కమిటీ గ్రూప్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## ఇష్టారాజ్యంగా ఆర్‌ఎంపీల వైద్యం

### - గ్రామాలలో అర్హత,అవగాహన లేకున్నా వైద్యం

### - అశాస్త్రీయ వైద్యంతో ప్రాణాలతో చెలగాటం

**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాలలో శంకర్ దాదా ఆర్‌ఎంపీలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అర్హత ఉండదు.. అనుమతులు ఉండవు, అయినా వైద్య చికిత్సలు చేస్తుంటారు. అడిగేవారు లేకపోవడం,తనిఖీలు లేకపోవడంతో ఇష్ట రాజ్యాంగా క్లినిక్లు ఏర్పాటు చేస్తున్నారు. రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషనర్లు (ఆర్‌ఎంపీలు) అంటే కేవలం ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావాలని, ఇంజెక్షన్లు ఇవ్వడం,ప్రసవాలు,గ్లూకోజ్ పెట్టడం వంటివి చేయకూడదని నిబంధనలు ఉన్నాయి. గ్రామాలలో గత్యంతరం లేక స్థానికంగా అందుబాటులో ఉంటుందనే ఉద్దేశంతో రోగాలతో తమ వద్దకు వస్తున్న అమాయక ప్రజలకు చుక్కలు చూపిస్తూ,ఇష్టరాజ్యాంగా రోగుల డబ్బులను సొమ్ము చేసుకుంటున్నారని ప్రచారం జరుగుతుంది. గతంలో వీరు చేసే వైద్యం వికటించి కొంతమంది అమాయకులు కూడా చనిపోవడం జరిగింది. ఈ అమాయకులకు నయానో భయానో ముట్టజెప్పి యధావిధిగా క్లినిక్లను నడిపిస్తూ ప్రజలను నిలువున దోచుకుంటున్నారు. మండల కేంద్రంలో, కొల్లూరు, కూచూర్, కారుకొండ, చౌడూర్, రుద్రారం, ఇప్పటూర్, తీగలపల్లి మండలంలో దాదాపు అన్ని గ్రామాలలో వీరి వ్యాపారం మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగుతుంది. దీనికి తోడు పట్టణాలలోని కార్పోరేట్ ఆసుపత్రుల వారితో ఆర్‌ఎంపీల ఒప్పందంతో రోగులను అక్కడికి పంపిస్తూ కమిషన్ల రూపంలో సొమ్ము చేసుకుంటున్నారని వినికిడి.ఈ విషయమై డీఎంఓ మంజులను వివరణ కోరగా స్థాయికి మించి వైద్యం చేసే వారి మీద విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్లినిక్లను సీజ్ చేస్తామని ఆమె తెలిపారు.

## నేడు పియులో వాకథాన్ నిర్వహణ



**మహబూబ్‌నగర్ పియు సూర్యన్యూస్:** మంగళవారం పాలమూరు విశ్వవిద్యాల యం పరిపాలనా భవనంలో రోడ్ భద్రత మాసోత్సవాలు 2026 పోస్టర్ ని పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి ఎన్. శ్రీనివాస్ ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జి ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రోజు ఉదయం 7 గంటలకు రోడ్ భద్రత మాసోత్సవాలు 2026 పాలమూరు యూనివర్సిటీ నుండివాకతాన్ ర్యాలీ ప్రారంభమౌతుందని అన్నారు. ర్యాలీలో విజయేంద్ర బోయి జిల్లాకలెక్టర్, మహబూబునగర్, డి.జానకి మహబూబునగర్ జిల్లా సూపరింటెం డెంట్ అఫ్‌పోలీస్ మరియు జిల్లా ఉన్నంతధికారులు పాల్గొంటారన్నారు. రోడ్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత కాబట్టి అధ్యాపకులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరినారు. ఈ కార్యక్రమములో వాసుదేవరావు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహబూబునగర్ ,ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. ప్రవీణ ,రుబీనా పర్వీన్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

## జనరల్ స్థానాలన్నీ బీసీలు కైవసం చేసుకోవాలి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** త్వరలో జరగబోవు కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో బీసీలు పోటీ చేసి గెలవాలని, జనరల్ స్థానాలంటే బీసీలవే అని 50 నుంచి 60 శాతం ఉన్న బీసీల ఓట్లతోనే మన ఓట్లు మనకే వేసుకొని జనరల్ స్థానాలు కైవసం చేసుకోవాలని అని బీసీ సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ అన్నారు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ ,మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనరల్ 14 డివిజన్లో బీసీలు పోటీలో ఉండాలని అక్కడ బీసీలే నిర్ణయాత్మక శక్తులుగా ఉంటారు కాబట్టి గెలుపు సునాయసమన్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఏ విధంగా అయితే జనరల్ స్థానాలలో మెజార్టీ స్థానాలు బీసీలు గెలిచారో అదే బీసీలందరూ ఓట్ల చైతన్యంతో త్వరలో జరగబోవు కార్పొరేషన్ మరియు మునిసిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకొని బీసీలు తమ సత్తా చాటాలని శ్రీనివాస్ సాగర్ కోరారు. జనరల్ స్థానాలు అంటే అగ్రవర్ణాల స్థానాలు కావని అవి బీసీలవే అని మహబూబ్ నగర్ తొలి కార్పొరేషన్ లో మెజారిటీ సభ్యులు బీసీ లు ఉండి అభివృద్ధిలో కీలకంగా ఉంటూ భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా బీసీలు అందరూ ఐకమత్యంతో ముందుకెళ్లి రాజ్యాధికారాన్ని సాధించే దిశలో అందరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ గౌరవాధ్యక్షులు శివార్చక విజయ్ కుమార్, బీసీ జేఏసీ రైట్స్ రాష్ట్ర కన్వీనర్ సారంగి లక్ష్మీకాంత్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న,తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని ధర్నా




**కొత్తకోట సూర్య న్యూస్ :** కొత్తకోట మున్సిపల్ కార్మికులకు పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళ వారం నాడు మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. సంక్రాంతి పండుగ కూడా వేతనాలు ఇవ్వకపోవడంతో పస్తులు ఉండే పరిస్థితులు ఏర్పడ్డాయి ఆయన ఆరోపించారు. సంవత్సరం పాటుగా మున్సిపల్ కార్మికులకు పిఎఫ్ డబ్బులను అకౌంట్లో జమ చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండో పి ఆర్ సి లో కనిస వేతనం 26,000 నిర్ణయించాలని మున్సిపల్ శాఖలోని వివిధ విభాగంలో పనిచేస్తున్న వారి చదువు మరియు వృత్తి నైపుణ్యతను గుర్తించి జవాన్లుగా డ్రైవర్లుగా శానిటరీ ఇన్స్పెక్టర్గా కంప్యూటర్ ఆపరేటర్లుగా మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారాలు పండుగల సందర్భంగా అందరికీ వర్తించేలా సెలవులు ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న పట్టణా విస్తరణ అనుగుణంగా కొత్త సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తేస్తూ 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరుగుతున్న ఒక్కరోజు సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జే ఎర్రన్న, కొండన్న, బాలస్వామి, రమేష్, పెద్దరాజు ఎర్ర రాజు శిరీష, సుశీల, మన్నెమ్మ,సుగుణమ్మ, నయోమి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### - మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొని మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి రెండో సాధారణ మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ దేవ సహాయం, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉండేందున ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శ కంగా, తప్పిదాలు లేకుండా నిర్వహించేలా జిల్లా ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని, జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల్లో 65 వార్డులు, 131పోలింగ్ కేంద్రాలు, ఎన్నికలను చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. బుధవారం ఈనెల 28వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియను అత్యంత పకడ్బందీగా సజావుగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని, ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణపై మున్సిపాలిటీ అధికారులతో తరచూ టెలీకాన్ఫరెన్స్‌లు, వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయపార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించబడతాయని, మిగతా ఎన్నికల ప్రక్రియ అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి మాస్టర్ శిక్షకుల ద్వారా అవసరమైన శిక్షణతో పాటు పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

**మధ్యాహ్నం తర్వాత ఉపాధ్యాయులు గైర్హాజరు :** మధ్యాహ్న భోజనం అనంతరం ఉపాధ్యాయులు పాఠశాలలో ఉండకుండా వెళ్లిపోతున్నారని గ్రామస్థుల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. యాప్ అటెండెన్స్ ఉన్నప్పటికీ ఉదయం వచ్చి అటెండెన్స్ వేసి వెళ్లి, మళ్లీ సాయంత్రం వచ్చి అటెండెన్స్ వేసుకుంటున్నారని వారు ఆరోపిస్తున్నారు. "బైకులు రూముల్లో పెట్టడం తప్పే" – ఎంఈఓ చంద్రశేఖర్ ఈ వ్యవహారంపై మండల విద్యాధికారి చంద్రశేఖర్ స్పందిస్తూ, ఉపాధ్యాయుల బైకులను తరగతి గదులు, వరండాల్లో ఉంచడం తప్పేనని, ఇకపై అలా జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాల్సిందేనని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .అలాగే ప్రతి ఉపాధ్యాయుడు ఉదయం నుంచి సాయంత్రం వరకు కచ్చితంగా స్కూల్ అవర్స్?లో ఉండాలని, ఇది ఉల్లంఘించారని రుజువైతే ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని స్పష్టం చేశారు.

# రిజర్వాయర్ వద్దు, భూములే కావాలి అంటూ ప్రజాభవన్‌లో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష నేతలు





**రేవల్లి (ఏదుల) సూర్య న్యూస్ :** ఉమ్మడి మండలంలో గొల్లపల్లి – చీర్కపల్లి రిజర్వాయర్ వ్యతిరేకిస్తూ ఆయా గ్రామాల అఖిలపక్ష నాయకులు హైదరాబాదులోని ప్రజా భవన్ లో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లల చిన్నారెడ్డి కు మంగళవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష (ప్రతిపక్ష) నాయకులు మాట్లాడుతూ రిజర్వాయర్ వద్దు, భూములే కావాలి అంటూ.. ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఏదుల రిజర్వాయర్లు పక్కనే ఉండగా రైతులకు నష్టం కలిగించే విధంగా మరో నూతన రిజర్వాయర్ ను కూత పెట్టు దూరంలో పెట్టడం నిరుపయోగం, కావున ప్రభుత్వం కొత్తగా చేసిన గొల్లపల్లి – చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదనలు ఉపసంహరించుకొని పాలమూరు రంగారెడ్డి ఏదుల రిజర్వాయర్ లోని ఆఫ్ ట్రక్చర్ (ఓటి) తూము ద్వారా నీరు అందిస్తే డి5 డి8 కెనాల్ ద్వారా వనపర్తి, కొల్లాపూర్ నియోజకవర్గం రైతులకు పుష్కలమైన సాగునీరు అందించవచ్చు.ఇది చాలా తక్కువ వ్యయంతో సాధ్యమవుతుంది. కావున ప్రభుత్వం గొల్లపల్లి – చిర్కపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు ను విరమించుకుని ఏదుల రిజర్వాయర్ ద్వారా సాగునీరు ఈచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అఖిలపక్ష నిర్ణయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు నష్టం జరగకుండా అవసరం లేని రిజర్వాయర్ ప్రాజెక్టు ను విరామంపచేసి సమీప ఏదుల రిజర్వాయర్ ద్వారా ఆయకట్టు, సాగునీరు ఏర్పాటు చేసి రైతులకు మేలు చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తదనంతరం అఖిల పక్షం నాయకులు రాష్ట్ర సచివాలయంలోకి వెళ్లి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జా ఐఏఎస్ ని కలిసి స్థానిక పరిస్థితులు వివరించి నూతన ఏదైతే ప్రతిపాదిత జివో నెంబర్ 34 లో ఉన్న గొల్లపల్లి – చీరకపల్లి రిజర్వాయర్ ను రద్దు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు రాజేశ్వర్ రెడ్డి, బోర్ల భీమయ్య, మాజీ ఎంపిటిసి రాజు రెడ్డి, మాజీ సర్పంచులు భాస్కర్ రావు, రమేష్ యాదవ్, దొడ్ల రాములు, బంకల సునీల్, మాజీ ఉపసర్పంచ్ శేషయ్య, అబ్దుల్ మహ్మద్,జుపల్లి కుమార్, భాస్కర్, దౌడ రాజు, వినోద్,సల్లేశ్వరం,తాలరి కురుమయ్య, మహేష్, జి.రాములు, శ్రీవర్ధన్ రెడ్డి, జిమ్మి రాములు,బొగ్గు వెంకటేష్, మహేష్ రావు, బోయ రాములు, జెట్టి కురుమయ్య,విజయ్ మోహన్,గడ్డిగొపుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమందడి ప్రెస్ క్లబ్‌కు స్థలపరిశీలన



**పెద్దమందడి సూర్య న్యూస్ :** పెద్దమందడి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కోసం మంగళవారం స్థల పరిశీలన చేసినట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఈశ్వర్ సీనియర్ జర్నలిస్టు గౌరవ అధ్యక్షులు గోపాల్ తెలిపారు ప్రెస్ క్లబ్ కోసం స్థలం ఇచ్చి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గతంలో జర్నలిస్టుల బృందం ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందిస్తూ భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేస్తున్న నని అలాగే ప్రభుత్వ స్థలంలో సర్వే చేసి జర్నలిస్టులకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని తాసిల్దారును ఆదేశించారు ఈ మేరకు తాసిల్దార్ పాండు నాయక్ సూచనలతో మంగళవారం డిప్యూటీ తాసిల్దార్ రాజేంద్రప్రసాద్ ఆరే గణేష్ సర్వే మన్యములు కలిసి రైతు వేదిక పరిసరాల్లో సర్వేనెంబర్ 824 లో కొంత స్థలాన్ని గుర్తించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా లొకేషన్ మ్యాప్ తయారు చేసి తాసిల్దార్ కు నివేదిక పంపినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి శివకుమార్ చారి బుద్వేష్ సురేందర్ గౌడ్ అశోక్ నాగరాజు రామ్ నరేష్ మన్యం భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు శ్రీకారం

### - మారేడు మాన్ దిన్నెలో ప్రారంభించిన సర్పంచ్ పాత్లావత్ లాలీ బాలు నాయక్



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** మండల పరిధిలోని మారేడు మాన్ దిన్నె గ్రామంలో 2026 సంవత్సరానికి తొలిసారిగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పాత్లావత్ లాలీ బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఉపాధి హామీ పనులను ప్రతి కూలీకి ఉపయోగపడే విధంగా పారదర్శకంగా అమలు చేస్తామని తెలిపారు. మాజీ ఎంపిటిసి తమటం వెంకట స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ గన్నోజు సునీత శ్రీకృష్ణ చారి, ఉప సర్పంచ్ గన్నోజు రామ్మోహన్, వార్డు సభ్యులు గంగం సాయిబాబు, దుబ్బ స్వామి, పంచాయతీ కార్యదర్శి టి. ప్రవీణ్ కుమార్, ఏపీవో వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు. సీనియర్ నాయకులు సందు జగన్మోహన్, పెబ్బేటి రేనయ్య, ఏ. పిక్లా నాయక్, బొల్లం రాజు, జనార్దన్ చారి, బి. నిరంజన్, భీమా నాయక్, నాగేష్ నాయక్, జి. శంకర్ యాదవ్, బోయ కురుమయ్య, సి. రాముడు, దాసర్ల వెంకటయ్య, వడ్డె చంద్రశేఖర్తో పాటు పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలికలకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేసిన ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు సానిటరీ పాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలోని 380 మంది బాలికలకు అందజేయడం జరిగింది పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలకు మాత్రమే ఈ శానిటరీ పాడ్స్ పంపిణీ చేయడం జరిగింది ఒక సంవత్సరానికి సంబంధించిన సానిటరీ ఫ్యాట్స్ బాలికలకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మహిళా ఉపాధ్యాయులు జ్యోతిలక్ష్మి రాజేశ్వరి సువర్ణ లోకమ్మ పాల్గొనడం జరిగింది.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**కోస్గి సూర్యన్యూస్:** గుండుమల్ మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ జాన్ సుధాకర్ మంగళవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్ ద్వారానే నేటి నుంచి యూరియా విక్రయాలు తప్పనిసరిగా జరగాలని స్పష్టం చేశారు. యాప్ వినియోగం లేకుండా యూరియా విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ఎరువుల కొనుగోలుకు వచ్చే ప్రతి రైతుకు యూరియా యాప్ వినియోగంపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని ఎరువుల దుకాణదారులను ఆదేశించారు. ఈసందర్భంగా కోస్గి డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

## 29న ఉద్యోగ మేళ

**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల(అటానమస్), మహబూబ్నగర్ లో టియస్‌కెసి వారి ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్ వారి సహకారంతో జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుంది. 29న కళాశాలలో ఉద్యోగమేళ నిర్వహిస్తున్నట్టు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ నెలలో భాగంగా సాగిలిటి, జియో, జస్ట్ డయల్, ముత్తూట్ ఫైనాన్స్, పేటీఎం, కాలిబర్, డి.బి.ఎస్., అట్రిస్ట్, నవత లాజిస్టిక్స్ తదితర కంపెనీలు పాల్గొంటున్నట్టు ప్రిన్సిపల్ ప్రొఫెసర్. వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ ఉద్యోగమేలకు ఏదైనా డిగ్రీ కలిగివుండి 2022–2025 ఉత్తీర్ణులు అయినటువంటి వారు మరియు డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## పేదప్రజల సీఎం సహాయం నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల



**ధరూర్ సూర్యన్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మహమ్మద్ ఇస్మాయిల్ తండ్రి ఎండీ అమీరలీ కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. చాకలి సోమరాజు తండ్రి చాకలి ఆంజనేయులు కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. సరోజమ్మ భర్త రంగన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును.చాకలి సరోజ తండ్రి తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 60000 రూపాయల చెక్కును. శివరాజు ఉమేష్ కు (చికిత్స) నిమిత్తం 55,000 రూపాయల చెక్కును. అనంతమ్మ భర్త సీతారాముడు కు (చికిత్స) నిమిత్తం 50,000 రూపాయల చెక్కును. ఉప్పరి నరసింహులు తండ్రి తిమ్మన్నకు (చికిత్స) నిమిత్తం 42,000 రూపాయల చెక్కును. అనంతమ్మ భర్త సీతారాముడు కు (చికిత్స) నిమిత్తం 42,000 రూపాయల చెక్కును.అనితమ్మ తండ్రి సవరణకు (చికిత్స) నిమిత్తం 42,000 రూపాయల చెక్కును, తరుణ్ తండ్రి బేబీ ఆఫ్ నిషా కు (చికిత్స) నిమిత్తం 38,000 రూపాయల చెక్కును. లక్ష్మి కాంత్ రెడ్డి దయ్యం దినే తండ్రి నర్సిరెడ్డి కు (చికిత్స) నిమిత్తం 37,000 రూపాయల చెక్కును, కురువ పెద్ద నర్సప్ప తండ్రి సవరన్నకు (చికిత్స) నిమిత్తం 32,000 రూపాయల చెక్కును కొండన్న తండ్రి ప్రకాష్ కు (చికిత్స) నిమిత్తం 30,000 రూపాయల చెక్కును, నాయకి రాజేంద్ర తండ్రి నాయకి కేశవులుకు (చికిత్స) నిమిత్తం 28,000 రూపాయల చెక్కును. మోహన్ రావు తండ్రి సైదన్న కు (చికిత్స) నిమిత్తం 26,000 రూపాయల చెక్కును.మల శారద భర్త మల రాములు కు (చికిత్స) నిమిత్తం 23,000 రూపాయల చెక్కును. ముంతాజ్ బేగం భర్త ఎండీ సలామ్ కు (చికిత్స) నిమిత్తం 19,000 రూపాయల చెక్కును.ఆనంద్ తండ్రి భీమన్న కు (చికిత్స) నిమిత్తం 18000 రూపాయల చెక్కును. పశువుల తిమ్మన్న తండ్రి తిమ్మన్న కు (చికిత్స) నిమిత్తం 17,000 రూపాయల చెక్కును.హనుమక్కభర్త చిన్న సర్వారెడ్డి కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును.మంగళి శారదవీరేష్‌కు (చికిత్స) నిమిత్తం 16000 రూపాయల చెక్కును. శ్రీనివాసులు తండ్రి సవరప్ప కు (చికిత్స) నిమిత్తం 16,000 రూపాయల చెక్కును. సుజాత భర్త అమరై కృష్ణ కు (చికిత్స) నిమిత్తం 12,000 రూపాయలు చెక్కును.జుట్టు పద్మమ్మ భర్త తాయి రెడ్డికు (చికిత్స) నిమిత్తం 11,500 రూపాయలు చెక్కును. మాలిపాటల్ భీమ్ రెడ్డి తండ్రి గోవింద్ రెడ్డి కు (చికిత్స) నిమిత్తం 10,000 రూపాయల చెక్కును.కురువ ఈరమ్మ భర్త కురువ మహాదేవప్ప కు (చికిత్స) నిమిత్తం 9,500 రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు డి.ఆర్ విజయ్, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాఘవేంద్ర రెడ్డి, మహబూబ్, సర్పంచ్ రామకృష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు , నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో బీజేపీ గెలుపుతోనే అయిజ నియోజకవర్గ ఏర్పాటు సులభం : మఱ్ఱి బాపు రెడ్డి





**ఐజ సూర్య న్యూస్ :** అయిజ మున్సిపాలిటీలో రానున్న ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను ఘనమైన మెజారిటీతో గెలిపిస్తే, అయిజను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయడం సులభతరం అవుతుందని బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ మఱ్రిబాపురెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం అయిజ పట్టణంలోని శ్రీ విద్యానగర్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మఱ్రి బాపు రెడ్డి మాట్లాడుతూ అయిజ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక నియోజకవర్గ ఏర్పాటుపై గతంలోనే డీకే అరుణ హామీ ఇచ్చారని, ఆ హామీ అమలు కావాలంటే పార్టీ మరింత బలంగా నిలవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అయిజ మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు వంటి అభివృద్ధి పనులు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే సాగుతున్నాయని గుర్తు చేశారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి విశ్వాసాన్ని పొందాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు కీలకమని, గెలుపు గుర్రాలకే అభ్యర్థిత్వం దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన అమలు కాని హామీలను ప్రజలకు వివరిస్తూ, బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి, ఎన్నికల కో–కన్వీనర్ సంజీవరెడ్డి, ఐజ మండల అధ్యక్షుడు గోపాలకృష్ణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మాదన్న, కిసాన్ మోర్చా నాయకులు భీమ్సేన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, నాగరాజు, అశోక్, వీరయ్య చారి, లక్ష్మణాచారి, బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## పేదల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

### - డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్





**పాలమూరు సూర్య న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేదల హక్కులను కాల రాస్తుందని డిసిసి అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ పిలుపుమేరకు మహబూబ్?నగర్ రూరల్ మండలం ధర్మాపూర్లో పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని గ్రామ ప్రజలతో సంతకాలు చేయించి తీర్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల జీవన ప్రమాణాలను పెంచి, ఆర్థిక స్వావలంబన కల్పించాలనే లక్ష్యంతో గత యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చింది అన్నారు. కోట్ల మందికి ఉపాధినిచ్చే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించే వరకు ఆందోళన చేయాల్సిన అవసరం ఉందని ప్రజలకు వివరించారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలను ప్రజలంతా ముక్తకంఠంతో ఎదిరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తుందని, ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా రెడ్డి , మహబూబ్‌నగర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ బెక్కరి మధుసూదన్ రెడ్డి, ధర్మాపూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, ఎంపీ ప్రవీణ్ కుమార్, అబ్రార్ హుస్సేన్, శ్రీధర్, పులిజాల రవికిరణ్, బి. చందు యాదవ్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ధరూర్ విద్యార్థులు



**దరూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు జాతీయస్థాయిలో రగ్బీ పోటీలకు ధరూర్ విద్యార్థులకు ఎంపికయ్యారు. ఈనెల 21 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లో జరిగినటువంటి రాష్ట్రస్థాయి అండర్ 14 అండర్ 17 బాల బాలికల రగ్బీ పోటీలలో మహబూబ్నగర్ జిల్లా తరఫున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ధరూర్ పాఠశాల విద్యార్థులు రంగస్వామి 9 క్లాస్ విద్యార్థి అండర్ 14 విభాగంలో జాతీయస్థాయికి మరియు నరేష్ 10క్లాస్ విద్యార్థి అండర్ 17 విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల పి.డి వి. శ్రీనివాసులు తెలియజేశారు వీరు ఒడిస్సాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వి.శ్రీనివాసులు తెలియజేశారు పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనందుకు గ్రామ సర్పంచ్ విజయకుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ప్రతాపరెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు క్రీడాభిమానులు క్రీడాకారులను అభినందించారు.

## ఈనెల 29 మండల స్థాయి సీఎం క్రీడలు



**మాగనూర్ సూర్య న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడలు ఈ నెల 29 గురువారం మండల స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ రాకేష్‌శర్మ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా క్రీడాకారులు ఈ సీఎం కప్ గేమ్స్ వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు మండల స్థాయి క్రీడల్లో పాల్గొనడానికి అర్హులన్నారు. అనంతరం క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభతో గెలుపొందిన క్రీడాకారులను డివైఎస్ఓ వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయికి ఎంపిక చేసి పంపనున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం నెంబర్ 9010096659 కు సంప్రదించాలన్నారు.

## నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### - మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహమూద్ షేక్ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని, ఈనెల 28 బుధవారం నుండి నామినేషన్స్ తీసుకొనుటకు రిటర్నింగ్ అధికారులకు అవసరమగు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు, అదేవిధంగా నామినేషన్ సమర్పించే వారికి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మాధవరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ రాజకుమారి నోరి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు బిజెపి మున్సిపల్ కౌన్సిల్ అభ్యర్థుల సన్మానం



**కొత్తకోట సూర్యా న్యూస్:** కొత్తకోట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన దంపతులు భాగ్యమ్మ మరియు బెనర్జీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పాకనాటి మహేశ్వరి రాజారాం, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్, రెండవ వార్డు గంగారపు రాఘవేంద్ర రెడ్డి , 12వ వార్డు అభ్యర్థి చిలుకటి చిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మీరు ప్రభుత్వ శాఖలో చేస్తున్న సేవలు అభినందనీయమని, రానున్న రోజుల్లో మరిన్ని అవార్డులు అందుకోవాలని కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతుల ఉత్పాదకత పెంపే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

### - వ్యవసాయ యాంత్రీకరణ క్రింద 50% సబ్సిడీతో పరికరాల పంపిణీ



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** వ్యవసాయ యాంత్రీకరణ సబ్-మిషన్ (ఎస్ఎంఏఎం) 2025--26 పథకం కింద ఉప్పునుంతల మండలానికి మంజూరైన 50% సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను అచ్చంపేట క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాలుగు రోటవేటర్లు, పదమూడు పవర్ స్ప్రేయర్లు, ఒక స్ట్రాబేలర్‌ను లబ్ధిదారులైన రైతులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ, మరింత మంది అర్హులైన రైతులు తమ తమ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్ఎంఏఎం పథకం ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు అందించి వ్యవసాయ పనులను సులభతరం చేయడంతో పాటుసాగు ఖర్చులు తగ్గించి ఉత్పాదకత పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్, ఉప్పునుంతల సర్పంచి చింతగళ్ల శ్రీనివాసులు, ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంత రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రతన్ సింగ్, రైతులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 300 జతల స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ





**ఐజ సూర్య న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అండగా నిలుస్తూ, వారిలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు ఎస్జీఎం ట్రస్ట్ మరియు ప్రతిభ అకాడమీ (కర్నూల్) డీఎస్సీ-2008 ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా మూడు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మొత్తం 300 మంది విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. యూపీఎస్ తుపత్రాల పాఠశాలలో 120 మందికి, మెల్లచెరువు పీఎస్‌లో 80 మందికి మరియు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులకు ఈ దుస్తులను అందజేశారు. 2011లో ఏర్పడిన ఈ ట్రస్ట్ ద్వారా నిరంతరం ప్రభుత్వ పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గతంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందించడంతో పాటు, పాఠశాలలకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మరియు మైక్ సెట్లను వితరణ చేశారు. ఈ విద్యా సంవత్సరం ట్రస్ట్ సభ్యుల నిర్ణయం మేరకు విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసినట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మరియు డీఎస్సీ-2008 ఉపాధ్యాయులైన కె. రవీంద్ర ధీర, షేక్షావలి, రామన్ గౌడ్, సమరసింహారెడ్డి, మహమ్మూద, షేక్ ఫయాజ్ పాషా, భీముడు, గోపీనాథ్, కృష్ణ పాల్గొన్నారు. వారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుక దేవి, ఉపాధ్యాయ బృందం, తుపత్రాల మాజీ కౌన్సిలర్ ఆంజనేయులు, గ్రామస్తులు పాండురంగ, చిన్న లింగన్న, తులసి గౌడ్, సింహాద్రి తదితరులు పాల్గొని విద్యార్థులకు డ్రెస్సులను అందజేశారు.

## అంగరంగ వైభవంగా మహా పడిపూజ - 12 జ్యోతిర్లింగాల మహా అభిషేకం



**చిన్నంబావి /సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రాములవారి దేవాలయంలో మంగళవారం మహాపడిపూజ - 12 జ్యోతిర్లింగాల మహా అభిషేక కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శివ స్వాముల దర్శనంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. 41 రోజుల దీక్షలో ఉన్న శివస్వాములు నిష్టగా మాలలు ధరించి ఈ మహా పూజలో పాల్గొన్నారు. గ్రామ భక్తులతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన శివ స్వాములు వందల సంఖ్యలో హాజరై శివ నామస్మరణతో మహా పడిపూజ, 12 జ్యోతిర్లింగాల పట్టాభిషేకంలో భాగమయ్యారు. ఉదయం తొమ్మిది గంటల నుంచే శివ స్వాములుగ్రామానికిచేరుకొని, రాములవారి దేవాలయం నుండి ప్రారంభమైన పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. గ్రామ వీధుల గుండా భక్తి శ్రద్ధలతో ఊరేగింపు కొనసాగి తిరిగి దేవాలయానికి చేరుకుంది. అనంతరం మహా పడిపూజ, 12 మెట్ల జ్యోతిర్లింగాల పట్టాభిషేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులచే గోమాతపూజ, శ్రీమంతపూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయ ప్రాంగణంలో బిల్వ చెట్టును నాటారు. శివ స్వాములు పుట్టమన్ను, విభూది, నూనె కలిపి 1116 లింగాలను స్వయంగా తయారుచేసి పూజలు నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అలాగే 12 జ్యోతిర్లింగాల అభిషేకం, శివపార్వతుల పల్లకి సేవ, భజన కీర్తనలు భక్తులను పరవశింపజేశాయి. ఆలయం మొత్తం శివనామ స్మరణతో మార్మోగింది. దీక్షస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికీ శివ స్వాముల అనుగ్రహం కలగాలని, వారి కుటుంబాల్లో పాడిపంటలు, సుఖసంతోషాలు నిండాలని శివపార్వతులను ప్రార్థించినట్లు తెలిపారు .గ్రామంలో నిర్వహించిన ఈ మహా పడిపూజ, 12 జ్యోతిర్లింగాల మహా అభిషేకం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగి భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ బి. నరసింహా రెడ్డి, మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, హనుమంతు రావు, రమణయ్య పూజారి, చుక్క రావు, ఉప సర్పంచ్ నరేష్, ధర్మ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, భగవంతు రెడ్డి, విష్ణు రెడ్డి పత్రిక మిత్రుడు శ్రీనివాసులు, తిక్కన్న కర్ణయ్య, చట్టమోని ఆంజనేయులు, బాలస్వామి, తెలుగు నరసింహ, సంపత్ కుమార్, మూగి వెంకటేశ్వర్లు,శివ స్వాములు పెద్ద గ్రామస్తులు ఎత్తున పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఈదమ్మ జాతర

### - కురువొల్ల డోలు. సన్నాయి వాయించగా అంగరంగ వైభవంగా ఈదమ్మ దేవి కళ్యాణం జరిపించిన సర్పంచ్ రామకృష్ణా





**మహమ్మదాబాద్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని వెంకట్ రెడ్డి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈదమ్మ జాతర అంగరంగ వైభవంగా జరిగింది.కురువోల్లు డోలు సన్నాయి వాయించగా అంగరంగ వైభవంగా ఈదమ్మ దేవి కళ్యాణం జరిపించిన గ్రామ సర్పంచ్ రామకృష్ణా. జాతరకు భారీగా తరలివచ్చిన భక్త జనం అమ్మవారికి బోనమెత్తి మొక్కులు తీర్చుకున్న మహిళలు.పల్లెల్లో జరిగే జాతర అంటే ఇది అనే విధంగా జాతర జరిగింది. జాతరకుగుంపులు గుంపులు జనం తరలివచ్చారు. జాతరలో పిల్లల చప్పుడు చేస్తూ ఆనందంగా మురిసిపోయారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ మాట్లాడుతూ. మా పల్లెలో కొన్ని సంవత్సరాల నుంచి ఈదమ్మ జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని అన్నారు.ఈదమ్మ దేవిని మా పల్లెలో గ్రామ ప్రజలు తాత ముత్తాతల నుంచి మొక్కుతున్నామని ఈ గుడిని ప్రజలందరూ కలిసి నిర్మించారని అన్నారు. జాతర మా పల్లెల్లో తాత ముత్తాతల నుంచి జరుగుతుందని అన్నారు.ఈ తల్లి దీవెనల వల్ల మా గ్రామంలో పంటలు బాగా పండి పిల్లాపాపలతో కుటుంబ సభ్యులందరూ ఆనందంగా ఉండాలని దేవి ఆశీర్వదించాలని ఈదమ్మని కోరేమని అన్నారు. ఈదమ్మ జాతరని వచ్చే సంవత్సరం ఇంకా భారీ మొత్తంలో జరిగేలా చేస్తానని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెంగలి చందన శేఖర్.సర్పంచ్ కుమ్మరి రామకృష్ణ. యం శేఖర్ రెడ్డి. కుమ్మరి శంకరయ్య. మాజీ సర్పంచ్ కుమ్మరి రాములు కురువ మల్లయ్య.బసిరెడ్డి. మహిళలు.గ్రామస్తులు. వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ పూర్తి
### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,సూర్య న్యూస్:** వచ్చే నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 131 మంది పోలింగ్ కేంద్రాలు కి సంబంధించి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 65 వార్డుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 159 మంది సిబ్బందితో పాటు అదనంగా 20 శాతం రిజర్వ్ సిబ్బందిని, 629 మంది సహాయ ప్రిసైడింగ్ ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. స్థానికత, ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న అంశాలు తదితరాలను పరిగణనలోకి తీసుకుని సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలోని 65 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్?ను కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు కోసం ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డీఈఓ రమేష్ కుమార్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, వెంకటేశ్వర్లు శెట్టి, ఈడియం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ కాంపౌండ్ కూల్చివేతపై జెడ్పీ మాజీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య ఆగ్రహం

**- అక్రమ నిర్మాణాలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి**



**గద్వాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కాంపౌండ్ వాల్?ను అక్రమంగా కూల్చివేయడంపై మాజీ జడ్పీ చైర్?పర్సన్ సరితా తిరుపతయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆమె కూల్చివేత జరిగిన ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించి, మార్కెట్ సెక్రటరీ తో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ, సొంత లాభం కోసం అక్రమ నిర్మాణాలకు తెరలేపడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సరిత తిరుపతయ్య మాట్లాడుతూ, మార్కెట్ యార్డ్ కాంపౌండ్ గోడను కూల్చివేసి, అక్కడ కొత్తగా షాపుల నిర్మాణానికి ప్రయత్నిస్తున్న వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా గోడ కూల్చివేస్తున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇప్పటికైనా స్పందించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల నాయకులు, సర్పంచులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితలు ఉన్నారు.

## ఉత్తమ అధికారులకు ఘన సన్మానం





**వంగూరు సూర్యన్యూస్:** మండల తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ మురళీమోహన్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శేఖర్ సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు లను జిల్లా కలెక్టర్ సంతోష్ ఎంపీ మల్లురవి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అవార్డు అందుకున్నందుకుగాను వారిని అధికారులు ప్రజాప్రతినిధులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం వంగూరు గ్రామ సర్పంచ్ పురుగుల యాదయ్య వార్డు సభ్యులతోకలిసి తహసిల్దార్ మురళీమోహన్ గిర్దావర్ శేఖర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండపల్లి భాస్కర్ వార్డు సభ్యులు లట్టుపల్లి మురళి బండపల్లి శివకుమార్ సుమన్ రాజు మరియు యూసుఫ్ రమేష్ పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతోనే వ్యవసాయ లాభాలు : ఏవో శిరీష



**పెద్దకొత్తపల్లి, సూర్యాన్యూస్:** మండల పరిధిలోని పెద్దకారుపాముల గ్రామంలో నేరుగా వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తున్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి శిరీష శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఆమె, నేరుగా వెదజల్లే పద్ధతి మరియు డ్రం సీడర్ విధానం ద్వారా వరి సాగు చేయడం వల్ల రైతులకు ఖర్చు తగ్గడంతో పాటు మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉందన్నారు.గ్రామానికి చెందిన రైతు గడ్డంపల్లి బాలరాజు తండ్రి బాలస్వామి గత రెండు సంవత్సరాలుగా ఈ పద్ధతిని విజయవంతంగా అమలు చేస్తున్నారని ఏవో శిరీష తెలిపారు. మొదట ఒక ఎకరాతో ప్రారంభమైన ఈ సాగు విధానం ప్రస్తుతం 10 ఎకరాలకు విస్తరించడం అభినందనీయమని పేర్కొన్నారు. బాలరాజు సాధించిన ఫలితాలను చూసి ప్రోత్సాహం పొందిన రైతులు ఈ యాసంగి సీజన్‌లో పెద్దకారుపాముల గ్రామంలో సుమారు 100 ఎకరాల్లో నేరుగా వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేస్తున్నారని వెల్లడించారు.ఈ పద్ధతివల్ల నారు పెంపకం, నాట్లు వేసే పనులు అవసరం లేకపోవడంతో కూలీల కొరత సమస్య తీరుతుందని, సాగు ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ఏవో శిరీష వివరించారు. ముఖ్యంగా విత్తన ఖర్చు తగ్గి, ఎకరానికి 15 నుంచి 20 కిలోల వరకు విత్తనం ఆదా అవుతుందని తెలిపారు. అలాగే సమయం కూడా ఆదా కావడంతో రైతులు ఇతర వ్యవసాయ పనులపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.విత్తనాల ఎంపిక, పొల సిద్ధం, నీటి నిర్వహణ విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించిన ఏవో శిరీష, వ్యవసాయ శాఖ తరఫున అవసరమైన సాంకేతిక సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. నేరుగా వెదజల్లే పద్ధతిని రైతులు అవలంబించి లాభాలు పొందాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జానకిరామ్, రైతులు గడ్డంపల్లి బాలరాజు, మడ్డి రాజేందర్, పిట్టల కిషోర్ తదితరులు పాల్గొన్నారు. రైతులు తమ అనుభవాలను అధికారులతో పంచుకుని, ఈ పద్ధతిపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## సర్పంచ్ భర్త పై కులం పేరుతో దూషించి దాడి చేయడాన్ని ఖండిస్తున్నాం.

**- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా. మంత్రి నర్సింహ్మయ్య**




**మహబూబ్నగర్ సూర్యన్యూస్:** తెలంగాణ మాలమహానాడు మహబూబ్నగర్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డా మంత్రి నర్సింహ్మయ్య మాట్లాడుతూ ,మహబూబ్నగర్ రూరల్ మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన మంగి ఆశ గత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇప్పలపల్లి గ్రామం నుండి సర్పంచ్ గా ఎన్నికైనది ఆనాటి నుండి నేటి వరకు కులం పేరుతో దూషిస్తూ మీరు సర్పంచ్ కుర్చీలో కూర్చుంటే మేము నిలబడాల్నా, మీరు వాటర్ ప్లాంట్ ద్వారా నీళ్లు అమ్మితే మేము త్రాగాల్నా అని కుల దురంకారంతో బజారు రవి, ఆవుల వెంకటరెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, ఆవుల శ్రీశైలం రెడ్డి, కొత్తకాపు నరేందర్ రెడ్డి, క్యాథన్ ముని శేఖర్ లు కలిసి ఆదివారం సాయంత్రం సర్పంచ్ ఇంటి పైకి వెళ్లి కత్తులతో మిమ్మల్ని చంపుతామని మీరు సర్పంచ్ గిరి ఎలా చేస్తారో చూస్తామని, మీరు నీళ్లు ఎలా అమ్ముకుంటారో చూస్తామని, కులం పేరుతో దూషించి దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ దాడిని తెలంగాణ మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తూ ఉంది. స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ దళితుల మీద దాడులు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఇటువంటి దాడులు పునరావృతం కాకూడదంటే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులను ప్రజాస్వామ్యవాదులు అందరూ ఖండించాలన్నారు. సర్పంచ్ ఇంటి పైకి వెళ్లి దాడి చేసే యత్నం చేసిన దుండగులపైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి ఉపసర్పంచ్ మ్యాదరి కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల శ్యాంసుందర్, మంగి లక్ష్మయ్య, మంగి మైబు, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలు మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని చెప్పిన ఎస్పీ సునీత రెడ్డి





**పెద్దమందడి సూర్య న్యూస్ :** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మంగళవారం ఉదయం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలు పాత్రికేయులు పోలీసులకు హెల్మెట్ ప్రాముఖ్యత మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు అనంతరం అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారంతో 65 హెల్మెట్లను పాత్రికేయులు పోలీస్ సిబ్బంది మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ కుటుంబంలో పిల్లలు భర్తలు అన్నదమ్ములు సురక్షితంగా ఇంటికి చేరాలంటే మహిళలు వారికి హెల్మెట్ వినియోగంపై నిరంతరం గుర్తు చేయాలన్నారు. హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా కుటుంబ ఆనందాన్ని కాపాడే భద్రత కవచమని మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామస్థాయిలో రోడ్డు భద్రత సందేశాన్ని విస్తరించాలని తమ కుటుంబాల తో పాటు సమాజాన్ని కూడా ప్రమాదాల నుంచి రక్షించాలన్నారు అమ్మ మాటలు ని భద్రత ఉంది భార్య సూచనల్లోనే భర్త జీవితం ఉంది పిల్లల చిరునవ్వుల కోసం హెల్మెట్ తప్పనిసరి హెల్మెట్ ధరించమని అడగడం హెల్మెట్ ధరించకుండ వెళ్ళనీయకుండా పోవడం ప్రమాదమని రెండు చక్రాల వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్పీ అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తకోట సిఐ రాంబాబు పెద్దమందడి ఎస్ఐ జలంధర్ రెడ్డి పెద్దమందడి గ్రామస్తుడు ఏ సిటీవో ప్రసన్న రెడ్డి పెద్దమందడి ఎంపీడీవో పరిణితి వైద్యాధికారి యశస్విని వనపర్తి అదనపు మోటార్ వాహనాలు అధికారి సైదులు ఏపీవో సక్రనాయక్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## నాగరాల గ్రామం 2వ సెంటర్‌లో త్రాగునీటి సమస్యకు పరిష్కార దిశగా చర్యలు

**- "ఎమ్మెల్యే ఆదేశాలతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన"**



**శ్రీరంగాపూర్, సూర్యన్యూస్:** నాగరాల గ్రామం 2వ సెంటర్ పరిధిలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ గుంటి మహదేవ్ ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను వివరించడంతో ఎమ్మెల్యే తక్షణ చర్యలకు ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం ఆర్ డబ్ల్యూఎస్ శాఖకు చెందిన ఏఈ, డిఈ అధికారులు 2వ సెంటర్‌ను సందర్శించి పరిశీలన చేపట్టారు. త్రాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కొత్త బోర్?వెల్ వేసేందుకు అనువైన స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు దీర్ఘకాలిక పరిష్కారం అందించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. అదేవిధంగా, ఇప్పటికే ఉన్న ఒక బోర్‌వెల్ వద్ద నీటి లభ్యత తక్కువగా ఉండటంతో, తాత్కాలికంగా అయినా ప్రజలకు నీరు అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో అక్కడ చేతి పంపును బిగించడం జరిగింది. దీంతో స్థానికులు కొంత మేర ఉపశమనం పొందుతున్నారు. ఇదిలా ఉండగా, కొన్ని వార్డు నెంబర్లకు సంబంధించిన బాధ్యతలు వహిస్తున్న వ్యక్తులు ప్రజలతో అనుచితంగా, ఆవేశపూరితంగా మాట్లాడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవను విస్మరించి, అధికార దర్పంతో వ్యవహరిస్తున్న వారిపై గ్రామపంచాయతీ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ ప్రజల సమస్యలపై స్పందించి, వెంటనే చర్యలు ప్రారంభించిన ఎమ్మెల్యేకి, అలాగే క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టిన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. త్వరలోనే శాశ్వత త్రాగునీటి పరిష్కారం అందించాలని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నేడే వాహనాల వేలం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో బెల్లం, నాటు సార, అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన ద్విచక్ర, ఆటో, ఫోర్ వీలర్ వాహనాలకు ఎక్సైజ్ కార్యాలయం వద్ద నేడు బుధవారం ఉదయం 11 గంటలకు వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ వేలం పాట నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని సిఐ పేర్కొన్నారు, ఆసక్తి గలవారు నిర్ణీత రుసుము చెల్లించి వేలంపాటలో పాల్గొనలని ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి కోరారు.

## మాజీ కౌన్సిలర్ గీతమ్మ పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**గద్వాల్ సూర్య న్యూస్:** మంగళవారం గద్వాల టౌన్ 3వ వార్డ్ చెందిన మాజీ కౌన్సిలర్ గీతమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం అంతిమ యాత్రలో పోల్గోనడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, నాయకులు నరసింహ రెడ్డి, ఆనంద్ గౌడు సాయి శ్యామ్ రెడ్డి, తుమ్మల నర్సింహులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**అడ్డాకుల,సూర్య న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని శాఖాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్ రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడంతో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## విద్యార్థి అభ్యర్థన సామర్థ్యాలను పరిశీలించి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి : జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి





**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని మన్నాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ను సందర్శించారు, ఇందులో భాగంగా మూడో తరగతి తెలుగు పాఠ్య బోధన ను పరిశీలించారు, అలాగే ఎఫ్ ఎల్ ఎస్ సర్వే కి సంబంధించి విద్యార్థుల పఠన నైపుణ్యాలు మరియు సంఖ్యా పరిజ్ఞానం ను అంచనా వేస్తూ ఉపాధ్యాయులకు తగిన సలహాలు సూచనలు ఇచ్చారు, పాఠశాల సంబంధిత పలు రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఉపాధ్యాయులకు సూచనలిస్తూ టీచర్ డైరీలు మరియు పాఠ్య ప్రణాళికలను సిద్ధం చేసుకుని దాన్ని అనుసరించి పాఠ్య బోధన చేయాలన్నారు. టీ.ఎల్.ఎం. తయారీ మరియు బోధన కృత్యాలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయుల కు సూచనలు ఇస్తూ వంటశాల మరియు వంటపని ప్రాంతంలో పరిశుభ్రత ఎల్లప్పుడూ పాటించాలని సూచించారు. ఆమోదిత మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం ఇవ్వాలన్నారు. నాణ్యత గల కూరగాయలను మాత్రమే వాడాలని తెలిపారు. పాఠశాల పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

## ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి ఎస్ఐ మహేష్



**వంగూరు సూర్య న్యూస్ :** మండల ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని ఎస్ ఐ మహేష్ అన్నారు. ఆయన మంగళవారం రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో రోడ్డుపై జాగ్రత్తే జీవన భద్రత అనే అంశంపై సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం తాగి సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. మితిమీరిన వేగంతో ప్రయాణాలు చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించాలని అన్నారు. కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సురక్షితంగా ప్రయాణాలు చేయవచ్చునని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## అడ్డాకుల వాస్తవ్యులు కర్ణాటకలో జంగమమఠాధిపతికి గోధానం



**అడ్డాకుల, సూర్య న్యూస్ :** కర్ణాటక రాష్ట్రంలోగల శ్రీ కాశీ జంగమ వాడి మఠం శ్రీ జగద్గురుమఠం పరంపర మఠం చిత్తపూర్ తాలూకా హలకటి గ్రామంలో కట్టమని హీరేమఠం శ్రీ లింగైక్య మునీంద్ర శివాచార్య స్వామి వారి 43 వ పుణ్యతిథి సంస్కరోత్సవాల సందర్భంగా మఠంలో నిర్వహించిన సామూహిక ముత్తైదువ పూజ వడిబయ్యం కార్యక్రమంలో ప్రస్తుత మఠాధిపతి శ్రీశ్రీశ్రీ 108 అభినవ మునీంద్ర శివాచార్య మహాస్వామిజీ అధ్యక్షతన కన్మనూర్ సురేష్ శాస్త్రి ఆధ్వర్యంలో అడ్డాకుల వాస్తవ్యులు ఇండికా శ్రీనివాసులు ధర్మపత్ని సంధ్య దంపతులు ఎంతో ప్రేమగా పెంచుకున్న గోవును పూజ కార్యక్రమాలు నిర్వహించి మంగళవారం మఠానికి దానం చేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి అడ్డాకుల గ్రామస్తులు సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. కర్ణాటక రాష్ట్రం వరకు గోవును తరలించడానికి అంగీకార పత్రం పై నూతనంగా గెలిచిన సర్పంచు దశరథ్ రెడ్డి తన మొట్ట మొదటి సంతకం చేసి ఇలాంటి ధార్మిక పుణ్య కార్యక్రమానికి సహకరించి నందుకు సర్పంచు దశరథ్ రెడ్డికి, స్వామి వారి మఠం ప్రియ శిష్యులు కన్మనూర్ పురోహితులు సురేష్ శాస్త్రకి కృతజ్ఞతలు తెలిపారు.

## క్షయ నిర్ధారణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్**



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** గ్రామాల్లో నిర్వహిస్తున్న క్షయ (టీబీ) వ్యాధి నిర్ధారణ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ కోరారు. మంగళవారం ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నాగర్ కర్నూల్ మండలంలోని పులిజాల, మల్కాపూర్ గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. క్షయ వ్యాధి బాధితులకు ప్రభుత్వం ఉచితంగా మందులతో పాటు పోషకాహార కిట్ అందజేస్తుందని, మాంసకృతులు గల పోషకాహారం తీసుకోవడం వల్ల త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని వివరించారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు, ధూమపానం, మద్యపానం చేసే వారు, వయోవృద్ధులు, బరువు తక్కువ ఉన్నవారు, గతంలో క్షయ వ్యాధికి చికిత్స తీసుకుని కోలుకున్న వారు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులు తదితరులు తప్పనిసరిగా శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రవి శంకర్ కళాజాత బృందం పులిజాల మరియు మల్కాపూర్ గ్రామాల్లో క్షయ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణ, చికిత్స, పోషకాహారం అంశాలపై పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సబ్జెక్ట్ అలీ, ఎంఎల్?హెచ్?పి ప్రీతి, ఎస్?టీఎస్ శ్రీను, అమన్, ఏఎన్?ఎం వనజ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎస్సై మాధవ్ రెడ్డి.



**కల్వకుర్తి సూర్యన్యూస్:** రోడ్డు ప్రమాదంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయి, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రోడ్డు ప్రమాదాలకు గురైన కుటుంబాలను ఎల్ఈడి స్క్రీన్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాధవరెడ్డి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు, సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ పేర్కొన్నారు, వాహనదారులందరూ రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు, తదితరులు ఉన్నారు.

## సమ్మె నోటీస్ అందజేత



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో అంగన్వాడి టీచర్స్, ఆయాలు పాల్గొంటారని తెలియజేస్తూ సిఐటియు, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం సిడిపిఓ భాగ్యమ్మకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26,000, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ప్రాజెక్టు కమిటీ కార్యదర్శి పద్మ, కోశాధికారి జయమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు జిల్లా కార్యదర్శి పులిజాల పరుశరాములు తదితరులు ఉన్నారు.

## మాదిగల ఐక్యవేదిక మండల నూతన కమిటీ ఎన్నిక



**వెల్దండ. సూర్య న్యూస్ :** మాదిగల ఐక్యవేదిక మండల కమిటీని నూతనంగా మంగళవారం మాదిగల ఐక్యవేదిక వ్యవస్థాపక కమిటీ పకాడి జయ ప్రకాష్.నక్కరకంటి శ్రీనివాసులు. కోయ్యల పుల్లయ్య.తక్కెళ్ళపల్లి. శేఖర్. గుద్దటి ప్రభాకర్. తాండ్ర జంగయ్య.దార్ల. కుమార్. దుబ్బ నాగేష్. కొమ్ముల పుష్పగిరి రావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన దూల సామెల్ ను ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా ముంగల్శెట్టి మల్లేష్.ఉపాధ్యక్షులులుగా పోలె వెంకటేష్, మంగళగిరి శ్రీను, దుబ్బ రమేష్,కార్యదర్శులుగా మీసాల రాజు. కలకొండ మోగులయ్య, గడుసు శివ.దాసరి. శివప్రసాద్ కోశాధికారిగా పకాడి శశి కుమార్,సంయుక్త కార్యదర్శులుగా ముడి లక్ష్మణ్‌బాబు. పోలె వెంకటయ్య కొమ్ము నాగయ్య. కొమ్ము జలేందర్. పకాడి రామాంజనేయులు, ప్రచార కార్యదర్శులుగా కొమ్ము రాములు. కట్ట సైదులు.తాండ్ర శ్రీను ఈదులపల్లి శ్రీను, జోగు సైదులు, మీడియా కన్వీనర్ గా దండు జగన్. సంస్కృతిక కార్యదర్శిగా నల్ల జంగయ్య లను మరో 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలే అశోక్, చిన్న అంజయ్య, తలారి జంగయ్య,డీలర్ వెంకటయ్య, మల్లెపాకుల శేఖర్ ఇంకా పలువురు నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు చేసిన ఎస్సై ఎస్ కృష్ణ ఓబుల్ రెడ్డి



**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** కౌకుంట్ల మండల పరిధిలోని దాసరిపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్ర సమయంలో లక్ష్మారెడ్డి వ్యవసాయ పొలం దగ్గర ఇసుక ట్రాక్టర్ ఏపీ 28డిహెచ్1718 గల ట్రాక్టర్ పై ఇలాంటి అనుమతులు లేకుండా కౌకుంట్ల గ్రామం వైపు వెళుతుండగా పోలీసు సిబ్బంది అనుమతులు తనిఖీ చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానీ వెంకటప్ప కుమారుడు డ్రైవర్ అంజి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి తెలిపారు

## శక్తిపీఠం తెలుగు డైరీ ఆవిష్కరణ



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** శక్తి పీఠం మార్గదర్శకులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్, శక్తి పీఠం ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా మంగళవారము స్థానిక శక్తి పీఠం ప్రాంగణంలోని స్వామి శాంతానంద సభా మండపంలో శక్తి పీఠం తెలుగు డైరీలను ఆవిష్కరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోనే సంపూర్ణ పంచాంగం, హిందూ పండుగలతో కూడిన ఏకైక తెలుగు డైరీ శక్తి పీఠం నుండి వెలువడటం ఈ ప్రాంతవాసులందరికీ గర్వకారణమని ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్ అన్నారు. ఇట్టి కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్, నంది రాజశేఖర్, కర్నె గంగాధర్ రెడ్డి, ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి, నారాయణపేట జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకులబాలప్ప, శక్తి పీఠం ఉద్యోగ బృందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవ అవార్డ్ గ్రహీతకు సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న భీమసేన్ కు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ సేవకు ప్రశంసాపత్రం జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారు అందచేశారు. ఈ సందర్భంగా వారి మిత్ర బృందం జిల్లా పరిషత్ కార్యాలయంలో శాలువాతో సన్మానం చేసి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బందికి మిఠాయి పంపిణీ చేశారు. భవిష్యత్తులో ఇంకా ఉత్తమమైన సేవలు చేయుటకు భగవంతుడు శక్తి, సామర్థ్యాలు ఇవ్వాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్లు నారాయణ నాయక్, ఎండి. మగ్దూమ్, కార్యాలయ ఉద్యోగులు శ్రీను, అబీబ్, అనిల్, సుజాత మరియు మిత్రబృందం హెచ్. నర్సింహా, తిరుపతి గౌడ్, శ్రీనివాస్, మురళీ గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం గడ్డ నుండి జమ్మిచేడు ఆలయానికి చేరుకున్న జములమ్మ



**గద్వాల సూర్య న్యూస్ :** మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో జమ్మిచేడి గ్రామం నందు వెలసిన శ్రీ జమ్ములమ్మ మరియు పరుశు రాములు జాతర సందర్భంగా మంగళవారం గద్వాల నుండి గుర్రం గడ్డ గ్రామంలో వెలిసిన జమ్మలమ్మ దేవతను తీసుకొని రావడానికి ఎద్దుల బండిపై ఊరేగింపుగా వెళ్లారు . ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో జములమ్మ ఆలయము దగ్గర పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి మహారాష్ట్ర ,కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణలో ఉన్న ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని, జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరాములు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి పురేందర్ అన్నారు.

## వైభవంగా జములమ్మ అమ్మవారి రథోత్సవం



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని కున్సిలో జములమ్మ అమ్మవారి పదవ వార్షిక మహోత్సవం సందర్భంగా మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం 5 గంటలకు వైభవంగా రథోత్సవం నిర్వహించారు. పచ్చని తోరణాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన రథోత్సవంపై అమ్మవారి ఉత్సవ విగ్రహం ఉంచి పూజలు ఆనంతరం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్ని భక్తిశ్రద్ధలతో ఈ రథోత్సవాని లాగారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## నాగరాల గ్రామ పంచాయతీలో ఘనంగా గ్రామ సభ

### - “అభివృద్ధి పనులపై కీలక తీర్మానాలు”



**శ్రీరంగాపూర్, సూర్య న్యూస్ :** నాగరాల గ్రామ పంచాయతీలో నిన్న గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ గ్రామ సభకు ఎంపీడీఓ , వివిధ మండల అధికారులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మండల ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వార్డు మెంబర్లు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరయ్యారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా నిర్వహించిన ఈ గ్రామ సభలో పలు కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ముఖ్యంగా గ్రామంలోని 2వ, 3వ సెంటర్లలో స్మశాన వాటికల ఏర్పాటు, గ్రామ ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించడం జరిగింది. అలాగే మొదటి సెంటర్?లో సామూహిక భవనం, మహిళా భవనం నిర్మాణం ద్వారా సామాజిక కార్యక్రమాలు, మహిళల అభివృద్ధి కార్యక్రమాలకు అనుకూలంగా వేదిక కల్పించాలని తీర్మానించారు. ఇదే విధంగా 2వ సెంటర్‌లో అంగన్వాడి సెంటర్, 3వ సెంటర్‌లో కిచెన్ షెడ్ల నిర్మాణంపై కూడా ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..., గ్రామ సభలో ప్రజలు సూచించిన అంశాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం దశలవారీగా అమలు చేస్తామని, హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందరూ కలిసి పనిచేస్తే నాగరాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు. గ్రామ సమస్యలపై ప్రత్యక్షంగా చర్చించి, అభివృద్ధి పనులకు దిశానిర్దేశం చేసిన ఈ గ్రామ సభపై గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తీసుకున్న ఈ తీర్మానాలు త్వరలోనే కార్యరూపం దాల్చాలని వారు ఆకాంక్షించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎస్పీ. సునీత రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో చేపట్టిన కట్టుదిట్టమైన భద్రతనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈసారి పార్టీల గుర్తు పై ఎన్నికలు ఉంటాయి కాబట్టి మరింత పగడ్బందీగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేసేవిధంగా జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్, సమావేశం ఎన్నికల ప్రవర్తన నియమావళి పై దిశా నిర్దేశం

## సిఆర్పిఎఫ్ జవాన్ శివశంకర్ రావుకు ఘనసన్మానం





**లింగాల, సూర్యన్యూస్:** దేశానికి రక్షణగా నిలవాలని సంకల్పంతో అకుంటిత దీక్ష, నిర్విరామ కృషి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించి యువకులకు స్ఫూర్తిగా నిలిచారు సిఆర్పిఎఫ్ జవాన్ గా కొలువు పొందిన యువకుడు శివశంకర్. మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన శైలజ మల్లేష్ రావు దంపతుల కుమారుడైన శివశంకర్ రావు సిఆర్పిఎఫ్ జవానుగా శిక్షణ పూర్తి చేసుకున్నాడు. సిఆర్పిఎఫ్ జవానుగా జార్ఖండ్ రాష్ట్రంకు సేవలు అందించడానికి నియామకపు పత్రం అందుకున్న శివ శంకర్ రావు స్వగ్రామం శ్రీరంగాపురం విచ్చేసిన సందర్భంగా మాజీ సర్పంచ్ అక్కమ్మ సన్నయ్య ఆధ్వర్యంలో యువకులు, గ్రామస్తులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు. పేద కుటుంబానికి చెందిన శివశంకరరావు తమ కుటుంబ సభ్యుల కష్టాన్ని బాల్యం నుంచి చూస్తూ సైన్యంలో చేరాలని దృఢ సంకల్పంతో కటోర దీక్ష కృషితో సిఆర్పిఎఫ్ జవానుగా ఎదిగి విద్యార్థులు యువతకు ప్రేరణ కలిగిస్తూ ఆదర్శంగా నిలిచారని పలువురు వక్తలు హర్షం చేస్తూ పేర్కొన్నారు. తన కుటుంబ సభ్యుల విశాల దృక్పథంతో తన కోరికను మన్నించి సీఆర్పీఎఫ్ జవాన్ అవ్వడానికి తన తల్లి దండ్రులు ఎంతో శ్రమించారని వారి త్యాగంవల్లనే నేనీస్థాయికి వచ్చానని సిఆర్పిఎఫ్ జవాన్ చెబుతా భావోద్వేగానికి గురయ్యారు. దేశానికి సేవ చేస్తూ తనపుట్టిన గడ్డ శ్రీరంగాపురానికి పేరు తీసుకుని వచ్చే విధంగా బాధ్యతాయుతగా పనిచేస్తానని మాతృభూమి రుణం తీర్చుకోవడానికి జీవితాంతం కృషి చేస్తాను, తనను అభినందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అక్కమ్మ సన్నయ్య, సంతోష్ సందీప్, శివ, సరోజ, గణేష్, సైదమ్మ, రత్నయ్య, నరసయ్య, జగదయ్య, కృష్ణయ్య, జంగస్వామి, మల్లయ్య, వంశీ, శివ, కురుమయ్య శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సీఎం కప్ : 2025-26 క్రీడలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: జిల్లా క్రీడా అధికారి కృష్ణయ్య

**గద్వాల సూర్య న్యూస్ :** తెలంగాణ సీఎం కప్ 2025-26 క్రీడల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా క్రీడా అధికారి కృష్ణయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కప్ 2025-26 క్రీడలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం మండల స్థాయి/మునిసిపాలిటీ స్థాయి పోటీలు జనవరి 28 నుండి 31 వరకు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 5 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 9 నుండి 12 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఫిబ్రవరి 20 నుండి 23 వరకు జరుగుతాయని వెల్లడించారు. ఈ క్రీడా పోటీలు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు, జిల్లా అదనపు కలెక్టర్ నరసింగారావు పర్యవేక్షణలో నిర్వహించబడతాయని తెలిపారు. జిల్లాలోని 13 మండలాల ఎంపిడీఓలు, జిల్లా విద్యాశాఖాధికారి సహకారంతో ఏఎంఈఓలు, మండల కన్వీనర్లు, క్లస్టర్ బాధ్యులు, పీడీలు, పీఈటీలు సమన్వయంతో క్రీడలను నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆన్?లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో పాటు ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాంశంలోనే పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని, ఇందుకు 9885479896, 99593 44234 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

## లేబర్ కోడ్లు రద్దు చేసేవరకు పోరాటం

### - ఆల్ ట్రేడ్ యూనియన్ల జిల్లా సదస్సు లో వక్తల పిలుపు



**పాలమూరు సూర్య న్యూస్:** లేబర్ కోళ్లు రద్దు చేసే వరకు పోరాటం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ జిల్లా సదస్సులో వక్తలు పిలుపు ఇచ్చారు. మంగళవారం ఆల్ ట్రేడ్ యూనియన్లు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సదస్సులో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్, టి యు సి ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సి వెంకటేష్‌లు మాట్లాడారు. కార్మికులకు ఉరికోయలుగా మారిన లేబర్‌కోడ్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే సమ్మె జయప్రదం చేయాలని కోరారు. కార్మికులకు సంఘం పెట్టుకునే హక్కును ,సమ్మె చేసే హక్కును కనీస వేతనాల హక్కును ,ఉద్యోగ భద్రత హక్కును హరించే లేబర్ కోడ్లు ను తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే కార్యక్రమం చేపడతామని వారి హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు, సిఐటియు జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐఎన్టియుసి జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్ ,టిఎన్టియుసి జిల్లా నాయకులు ధన్వాడ రాములు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ ,టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు దేవదానం,ఏఐటీయూసీ కార్యదర్శి సురేష్ ,అధ్యక్షులు కృష్ణ ,సిఐటి యుజిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్ ,బి కే ఎం యు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి ,టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు జిల్లా కార్యదర్శి సాంబశివుడు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య, బాలు వెంకటన్న చంద్రకాంత్ రాజ్ కుమార్ వి కురుమూర్తి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) మహబూబ్ నగర్ లో పీ ఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు 1 వ తరగతి నుండి 5 తరగతులకు బొమ్మల ఆధారిత బోధనపై రెండు రోజుల ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా విద్యా శిక్షణ కళాశాల డైట్ ప్రధానాచార్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.(భౌతిక పద్ధతిలో) ఈ నెల మొదటి రోజు 28-నుండి 29 వరకు,రెండవరోజు 30 నుండి 31 విషయాలను దృష్టిలో ఉంచుకుని, పూర్వ మహబూబ్ నగర్ జిల్లాలోని పై ఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శిక్షణా కార్యక్రమాన్ని హాజరవ్వాలని ప్రధానాచార్యులు జిల్లా విద్యా శిక్షణ సంస్థ మహబూబ్ నగర్ తెలియపరిచారు.

## తహసిల్దార్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రంలో తహసిల్దార్ గా విధులను నిర్వహిస్తున్న కె ఎల్లన్న ను జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆయన కు ఉత్తమ అవార్డును అంద చేశారు తహసిల్దారు ఎల్లన్న ను మంగళవారం ఆయన చాంబర్లో కాంగ్రెస్ నాయకులు లాల్ కోట మోహిన్, మాజీ కోఆప్షన్ జాకీర్, వార్డు సభ్యులు శేఖర్, గౌస్, జిల్లా కారోబార్ సంగం అధ్యక్షుడు కురుమన్న, సయ్యద్ భాషా, వీరన్న లు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ఆల్ మీవా డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలమూరు సూర్య న్యూస్:** తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ 2026 డైరీ, క్యాలెండర్ను రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు శ్రీ జి .చిన్నారెడ్డి మంగళవారం ప్రజాభవంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా మైనార్టీలకు రావలసిన హక్కులను కాపాడటంలో అవసరమైతే పోరాటం చేసి వాటిని అమలు అయ్యేట్లు కాంగ్రెస్ పార్టీ పూర్తి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ మే వా వ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఫరూక్ హుస్సేన్ డాక్టర్ వహీద్ షా ఖాద్రి కోశాది కారి ఏం. ఏ. రషీద్ రాష్ట్ర నాయకులు శ్రీ జావేద్ అహ్మద్ తక్కుద్దీన్ అహ్మద్ ప్రవాస భారతీయుడు ముహమ్మద్ వాజీద్ సయ్యద్ అజమ్ హుస్సేన్ ఖాజా ఫరూఖ్ అలీ ముంతాజ్ అలీ అతి ఖుర్ రెహమాన్ లు పాల్గొన్నారు.

## వాసవి,వనిత క్లబ్ ఆధ్వర్యంలో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు అంద్యాల ప్రమోద్ కుమార్ గుప్తా జ్ఞాపకార్థం వారి తండ్రి అంద్యాల జనార్ధన్ గుప్త సహకారంతో 9వ వార్డు బసవేశ్వర కాలనీ నందు నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది, కాలనీవాసులు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని ఈ ఎండాకాలం కూడా నీటి సమస్య చాలా ఉంటుంది కాబట్టి ప్రజల దాహార్తి తీర్చడానికి వాసవి క్లబ్ సభ్యులు ముందుకు వచ్చి దాతల సహకారంతో కాలనీలో నూతన వాటర్ ట్యాంక్ నిర్మించడానికి ఒప్పుకున్నందున కాలనీవాసులు వాసవి క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. వాసవి క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. క్లబ్ పరంగా బీదవారికి, స్కూల్స్, వాటర్ ట్యాంక్ లు ఏ సహాయం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని,ఈ సంవత్సరం మరింతగా క్లబ్ సేవలు చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్,అంద్యాల జనార్ధన్, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కోశాధికారి తాలంపల్లి పవన్,వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వల ప్రసన్న, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి నారాయణ పేటను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని జిల్లా కలెక్టరు సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని వీసీ హాల్లో జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఇంతవరకు జరిగిన రోడ్ సేఫ్టీమీటింగ్లో చర్చించిన అంశాలు, చేపట్టిన పనుల గురించి శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్ తో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అందరూ కేవలం సమస్యలనే ప్రస్తావిస్తే సరిపోదని, వాటి పరిష్కారానికి ఏం చేయాలో ప్రణాళిక ను రూపొందించుకోవాలని ఆమె తెలిపారు. వారం రోజులలోపు పోలీసు శాఖ, విద్యాశాఖ, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, ఎన్హెచ్, మున్సిపల్ శాఖలు క్షేత్రస్థాయిలో ఆయా శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో రోడ్ల కు సమీపంలో ఉన్న పాఠశాలలను గుర్తించి, ఆయా పాఠశాలల ముందు స్పీడ్ బ్రేకర్లు, రోడ్డు ప్రమాద నివారణ కు చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలపై దృష్టి సారించాలని ఆమె కోరారు. 2026 జరుగుతున్న మొదటి సమావేశమని, లైన్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇంత వరకు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో వివరించాలన్నారు. నెలలో ఖచ్చితంగా ఒక సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అయితే వారం తర్వాత నిర్వహించే సమావేశానికి వారం రోజుల పాటు ప్రమాదాల నివారణ కు తీసుకున్న చర్యలు, ఇక ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తల చర్యల నివేదికతో సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో లారీలు, టిపర్లు రాంగ్ సైడ్ లో వెళ్తున్నాయని వాటికి జరిమానా విధించాలని కలెక్టర్ ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ మాట్లాడుతూ.. పోలీసు శాఖపరంగా రోడ్డు భద్రత పై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జిల్లాలో బ్లాక్ పాయింట్ల వద్ద జరిగే ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బీ, ఎన్ హెచ్, పోలీసు శాఖ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సంయుక్త పరిశీలన చేసి నివేదిక తయారు చేస్తారన్నారు. అలాగే ప్రధాన రహదారుల పక్కనే ఉన్న పాఠశాలలు, కళాశాలల ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అక్కడ కూడా బారీ కేడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అయితే జిల్లాలో జరిగిన 100 ప్రమాదాలలో ఎక్కువగా డ్రైవర్లు మద్యం తాగి నడపటం వల్ల, డ్రైవర్ల అజాగ్రత్త వల్ల జరిగాయని, ఆ ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం నుంచి రాత్రి వేళ అది కూడా జాతీయ రహదారులపైనే జరిగాయని ఆయన తెలిపారు. ఇంకా చాలా ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి పోలీసులకు సమాచారం అందటం లేదని, ప్రమాదం జరిగిన మూడు రోజులకు వచ్చి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నారని, రోడ్డు ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులను గంటలోపు సమీప ఆస్పత్రికి తరలించినప్పుడు ఆయా అస్పతుల నుంచి సమీప పోలీసు స్టేషన్ల కు సమాచారం అందించే విధంగా వైద్య శాఖ అధికారులు కొంత చొరవ చూపాలని ఎస్పీ కోరారు. ప్రమాదం జరిగిన గంట లోపు సమీప ఆసుపత్రులకు తరలించే గోల్డెన్ అవర్ గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్అండ్‌బీ ఎస్. ఈ. రమణయ్య, డీ. ఈ. రాములు, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, ఆర్టీవో మేఘా గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, వైద్య ఆరోగ్య శాఖ అధికారి భిక్షపతి, పీ ఆర్ ఈ ఈ జబ్బార్, డి.పి.వో సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలి: కలెక్టర్ బి ఎం సంతోష్.

### - అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు : జిల్లా ఎస్పీ

**గద్వాల సూర్య న్యూస్ :** గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించినట్లే మున్సిపల్ ఎన్నికలను కూడా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్సో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. తప్పిదాలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వీసీ అనంతరం జిల్లా ఎన్నికల అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని నాలుగు పురపాలికల్లో నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై అన్ని మున్సిపాలిటీల అధికారులతో తరచూ టెలీ, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల పరంగా పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించడం జరుగుతుందని, మిగతా ప్రక్రియ మొత్తం గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరే ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికీ మాస్టర్ శిక్షకులు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎస్పీ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థుల ర్యాలీ





**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ శివారు గొల్లపల్లి సమీపంలో దాదాపు 200కోట్ల రూపాయలతో 25 ఎకరాల్లో భారీ ఎత్తున ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి మంత్రి వాకిటి శ్రీహరి భూమి పూజ చేసి పనులు ప్రారంభించగా... నియోజకవర్గంలోని అన్ని గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరితో పాటు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేయడం జరిగింది. పట్టణంలోని స్టేడియం గ్రౌండ్ నుంచి పురా వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ అంబేద్కర్ చౌరస్తా వరకు వేలాది సంఖ్యలో విద్యార్థులు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలుపుతూ ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా గతంలో కేవలం గురుకులాలు ఏర్పాటు చేసి అద్దె భవనాల్లోనే వాటిని కొనసాగించారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గ కేంద్రంలో వందలాది కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించి కార్పొరేట్ స్థాయికి ధీటుగా దాదాపు 2000 మందికి పైగా విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా అన్ని చర్యలు చేపట్టారని అన్నారు.మక్తల్ నియోజకవర్గంలో అతి తొందరగానే ఇంటిగ్రేటెడ్ స్కూలు కు అనుమతులు తీసుకురావడమే కాకుండా త్వరితగతిన స్థల ఏర్పాటు భూమి పూజ చేసి అతి తక్కువ కాలంలో నిర్మాణ పనులు పూర్తిచేసుకుని అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా కృషి చేస్తున్న మంత్రి వాకిటి శ్రీహరికి నియోజకవర్గ ప్రజల తరపున కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని గురుకులాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విద్యార్థినిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన సిఐ శివ శంకర్ కమిషనర్ నర్సయ్య



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** బుధవారం నుండి ప్రారంభమయ్యే మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు మున్సిపల్ కమిషనర్ నరసయ్య లు కలిసి పరిశీలించారు. నారాయణపేటలో మొత్తం 24 వార్డులకు ఎన్నికలు జరగనున్నగా నామినేషన్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మెయిన్ చౌక్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు 03 రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని, నామినేషన్ వేసే వ్యక్తి వెంట ఇద్దరు వ్యక్తులకు మాత్రమే పర్మిషన్ ఉంటుందని సిఐ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద ఉన్న పోలీసులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా 100 మీటర్ల పరిధి నియమాలను పాటించాలని, అనుమతి లేకుండా ఎవరిని అనుమతించరాదని సీఐ సూచనలు చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టంగా తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణ 50 శాతం సబ్సిడీ వ్యవసాయ పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే





**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవనంలో (ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్) మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ అన్ని మండలాల, పదర, అమ్రాబాద్, బల్మూర్, లింగాల, అచ్చంపేట, ఉప్పునుంతల, వంగూర్, చారకొండ, మండలాల రైతులకు వ్యవసాయ పరికరాలు, రూట్ వేటర్, పెట్రోల్ పంపులు, ఇతర వ్యవసాయ పరికరాలు తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను టీపీసీసీ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అచ్చంపేట నియోజకవర్గ మండలాల రైతులు, పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని బురెడ్డిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. ఫిబ్రవరిలో జరిగే ఎఫ్ఎల్ఎస్ సర్వేకు మూడవ తరగతి విద్యార్థులశీదరిని సంసిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. బడికి వచ్చే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున అందరు విద్యార్థులు బడికి వచ్చేటట్లు చేయాలని, తల్లిదండ్రులకు తెలియజేయాలని ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. పాఠశాలలోని కిచెన్ గార్డెన్ను పరిశీలించి పండిన ఆకుకూరలను ఉపయోగిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులను అభినందించడం జరిగింది. ఇదేవిధంగా ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ పెంచాలని మండల ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది.

## కాంగ్రెస్ హామీలకు గ్యారెంటీ ఎక్కడ?

**- పెండింగ్ అభివృద్ధి పనులపై సూటి ప్రశ్నలు**

**- రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది**



**నారాయణపేట టౌన్ సూర్య న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చే హామీలను ప్రజలు నమ్మవద్దని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ హెచ్చరించారు. నారాయణపేటలో ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ హాజరు లేకుండానే మంత్రి శంకుస్థాపనలు చేయడంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత కూడా మక్తల్ నుండి నారాయణపేటకు ప్రధాన రహదారి నిర్మాణం ఎందుకు జరగలేదని నిలదీశారు. రెండు సంవత్సరాల్లో చేయలేని పనులు మిగిలిన మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తారన్న గ్యారెంటీ ఏమిటని ప్రజలు ఆలోచించాలని ఆయన సూచించారు. పురపాలక సంఘ ఎన్నికల్లో పోటీ చేయాలంటే ముందుగా ప్రజలకు సూటిగా జవాబులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా మంత్రికి, ఇతర జిల్లాల ఎమ్మెల్యేలకు, ముఖ్యమంత్రి వరకు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని రఘువీర్ యాదవ్ సవాల్ విసిరారు. అలాగే గ్రాడ్యుయేట్ నిరుద్యోగులకు హామీ ఇచ్చిన 24 నెలల నిరుద్యోగ భృతిని పూర్తిగా చెల్లించిన తర్వాతే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయడానికి అర్హులవుతారని పేర్కొన్నారు.

# రంజాన్ మాసంలో ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

**- విద్యుత్, పారిశుద్ధ్యం, నీటి కొరత లేకుండా చూడాలి**

**- ముస్లిం కమిటీల బాధ్యులతో జిల్లా కలెక్టర్**



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని చర్యలు చేపట్టాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు,అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో రంజాన్ మాసం ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో, ముస్లిం సంఘాలు, మస్జిద్ కమిటీల ప్రతినిధులతో సమీక్షించారు. ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు. రంజాన్ మాసంలో మసీదుల వద్ద హైమాస్ట్ లైట్, వీధి దీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. మసీదుల వద్ద వీధి కుక్కల బెడద ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. మస్జిద్‌ల వద్ద ఎక్కడైనా డ్రైయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. షాపులు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. అదనపు గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుద్ధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేయాలని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ముస్లిం ప్రతినిధులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ శాఖ ఇన్చార్జి అధికారి రాజేశ్వరి, జిల్లా వక్ఫ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సిరాజ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్,వక్ఫ్ కాంప్లెక్స్ మేనేజింగ్ కమిటీ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్, ముస్లిం అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు షేఖ్ మసూద్, ఉపాధ్యక్షులు షేక్ యాకూబ్ బావజీర్, ముస్లిం అడ్వైజరీ కమిటీ మాజీ అధ్యక్షుడు హబీబ్ ఖాన్ పాల్గొన్నారు.

# ఎన్నికలు స్వేచ్ఛాయితంగా నిర్వహించేందుకు పకడ్బందీగా చర్యలు

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**సూర్య, వనపర్తి ప్రతినిధి:** మున్సిపల్ సాధారణ ఎన్నికలు పకడ్బందీగా, పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావర ణంలో నిర్వహించే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ఎనికల కమిషనర్ రాణి కుముదిని ఆదేశించారు. మంగళవారం ఎన్నికల నోటిఫికేషన్ జారి చేసే ముందు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు.జనవరి, 28 నుండి 30వ తేదీ వరకులిఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. 31న స్క్రూటినీ, వ్యాలిడిటీ ఉన్న నామినేషన్ల విడుదల. ఫిబ్రవరి, 1న ఆర్డీఓ కు అప్పీల్ చేసుకునే అవకాశం, ఫిబ్రవరి 2న అప్పిల్ పరిష్కారం. ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు సాయంత్రానికి నామినేషన్ల తుదిజాబితా విడుదల. ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నిక నిర్వహణ, ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని షెడ్యూల్ విడుదల చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.80 వార్డులకు గాను 6 ఎస్.ఎస్.టి., ఎఫ్.ఎస్.టి బృందాలను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు.పోలీస్ శాఖ సహకారంతో అత్యంత పకడ్బందీగా ఎన్నికల నియమ నిబంధన మేరకు పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ ఆపాలి

**- బ్యాంకు ఉద్యోగుల డిమాండ్**





**పాలమూరు సూర్య న్యూస్:** ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను ఆపాలని బ్యాంకు ఉద్యోగులు డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ పిలుపు సమ్మెలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ పట్టణంలో టీటీడీ కల్యాణ మండపం నుండి తెలంగాణ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వ బ్యాంకులో ప్రైవేటీకరణ ఆపాలని ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని బ్యాంకింగ్ రంగాన్ని బలోపేతం చేయాలని, ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. కార్యక్రమంలో ఎన్సీబీ ఈ, ఏఎస్ బిఏ, ఏఎస్‌బిఏ, ఏఎస్‌బిఓసి, ఏఎస్‌సిబిఎఫ్, ఏఎస్‌ఆర్‌ఆర్‌బి ఈ నాయకులు వెంకటేశ్వర్లు, తిరుపతిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, శ్రీనివాసులు బాలరాజు, రవికుమార్, నరేష్, రాజేష్, రాంభూపాల్ రెడ్డి,జ్యోతి పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757